జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
సోమవారం | 16 | ఫిబ్రవరి | 2026 ♦ పేజీలు : 8



## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం





♦ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ దంపతులు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి

మిగతా 2 లో...





# రామప్పకు పోటెత్తిన భక్తులు


- కన్నుల పండువగా శివ పార్వతుల కళ్యాణం
- రామప్పలో జాగరణ ప్రత్యేక ఏర్పాట్లు: ఉత్సవ కమిటీ చైర్మన్
- వాహనాలతో నిండిపోయిన పార్కింగ్ స్థలం
- కొబ్బరికాయల ధరలకు రెక్కలు
- అధిక ధరకు విక్రయిస్తే దుకాణం సీజ్: రామప్ప ఈఓ బిల్లా శ్రీనివాస్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్పలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు అధికారులు అన్నిసౌకర్యాలు కల్పించారు. ఆదివారం జాగరణ చేసే భక్తులు,శివపార్వతుల కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది రామప్పలో భక్తులకు సేవలందించడానికి టెంట్లు ఏర్పాటు చేయడం జరిగింది.

**రామప్పకు పోటెత్తిన భక్తులు**

మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయానికి భక్తులు పోటెత్తారు.ఆదివారం తెల్లవారు జాము

మిగతా 2 లో...





## ఎలిశెట్టిపెల్లి గ్రామస్తుల యాభై యేండ్ల కల నెరవేరనుంది.

మంత్రి సీతక్క ఆదేశాలతో ఎలిశెట్టిపెల్లి బ్రిడ్జి నిర్మాణానికి అంచనా వేసి ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్న అధికారులు.

మంత్రి సీతక్క కృషికి సలాం,గ్రామస్తుల ఆనందానికి హద్దులు లేవు.

- బ్రిడ్జి మంజూరు ప్రతిపాదనలతో గ్రామం మోక్షం పొందింది,
- గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
- ఇంజనీరింగ్ శాఖా అధికారుల ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు,
- ఎలిశెట్టిపెల్లి బ్రిడ్జి అభివృద్ధికి మరో మైలురాయి మారనుంది.

**ఏటూర్‌నాగారం ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండలం, ఎలిశెట్టిపెల్లి గ్రామం వర్షాకాలం వచ్చిందంటే ఎలిశెట్టిపెల్లి గ్రామస్తులకు రాకపోకలు నిలిచిపోయేవి, ప్రజలు బయటకు ప్రాంతాలకు వెళ్లాలంటే

మిగతా 2 లో...

## శివరాత్రి పర్వదినం భక్త జనసంద్రంగా కోటగుళ్ల ప్రాంగణం

- శివరాత్రి మహాజాగరణ
- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన
- ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ
- గణపురం సీఐ కరుణాకర్ ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు



**గణపురం, ఫిబ్రవరి15, ప్రజాజ్యోతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటగుళ్ళ ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత

మిగతా 2 లో...

## మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు

- భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు



**దామెర, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామెర మండల కేంద్రంలోని శివాలయం, ల్యాదల్ల గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులతో కలిసి శివునికి ప్రార్ధనలు చేశారు. మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మికతకు

మిగతా 2 లో...

# రామప్పకు పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి...)

నుండే రామ లింగేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఉమా శంకర్,హరీష్ శర్మ భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహిస్తున్నారు.క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఈఓ బిల్లా శ్రీనివాస్ ఉత్సవ కమిటి చైర్మన్ మిల్కూరి ఐలయ్య మాట్లాడుతూ..మహాశివరాత్రి సందర్భంగా రామప్ప రామ లింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు.ఆలయ ప్రాంగణంలో చలవపందిళ్ళు,తాగు నీరు వంటి వసతులు ఏర్పాటు చేశామన్నారు.అభిషేకాలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.భక్తులు సమయనం పాటించి ధర్మ దర్శనం చేసుకోవాలని అన్నారు.భక్తుల రాకపోకల కోసం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పించామని అన్నారు. మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా రామప్పలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణానికి అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.దేవాలయ ప్రాంగణంలో



ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు.బంతి పూలతో వేదికను సర్వాంగసుందరంగా అలంకరించారు.రాత్రి 10 గంటలకు నిర్వహించే శివ కళ్యాణానికి మంత్రి సీతక్క హాజరు కానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా బాంబు స్క్వాడ్ తనిఖీలు చేశారు.

**రామప్పలో వాహనాలతో నిండిపోయిన పార్కింగ్ స్థలం**

రామప్ప దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దీంతో వివిధ వాహనాలపై వచ్చిన వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోయింది. ఉమ్మడి వరంగల్, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుండి భక్తులు భారీగా వాహనాలలో చేరుకుంటున్నారు.హన్మకొండ, ములుగు నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

**రామప్పలో జాగరణ ప్రత్యేక ఏర్పాట్లు: ఉత్సవ కమిటీ చైర్మన్**

మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయంలో ఆదివారం రాత్రి జాగరణ పాటించే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మిలుకూరు ఐలయ్య తెలిపారు. భక్తులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు సమయనము పాటించి రామ లింగేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని ఐలయ్య కోరారు.

**రామప్పలో కొబ్బరికాయల ధరలకు రెక్కలు**

పాలంపేటలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్పలో మహాశివరాత్రి సందర్భంగా కొబ్బరి కాయలు అధికధరకు అమ్మి దోపిడీ చేస్తున్నారు.బయట మార్కెట్లో రూ.25 కొబ్బరికాయ ధర పలుకు తుండగా సదరు వ్యాపారులు రూ.50 విక్రయిస్తున్నారు.ధరలను నియంత్రించవలసిన అధికారులు పట్టించుకోవడంలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ధరలను అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

**అధిక ధరకు విక్రయిస్తే దుకాణం సీజ్: రామప్ప ఈఓ బిల్లా శ్రీనివాస్**

రామప్పలో కొబ్బరికాయల ధరలకు రెక్కలు అని ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్ ను వివరణ కోరగా స్పందించారు.మహాశివరాత్రి సందర్భంగా రామప్ప జాతరలో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కును టెండర్ ద్వారా వ్యాపారికి అప్పగించినట్లు తెలిపారు.టెండర్ లో నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు కొబ్బరి కాయలు అమ్మినట్లయితే దుకాణం సీజ్ చేసి టెండర్ రద్దు చేస్తామని తెలిపారు.

## శివరాత్రి పర్వదినం భక్త జనసంద్రంగా కోటగుళ్ల ప్రాంగణం





(మొదటి పేజీ తరువాయి...)

గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి, భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు విజయ దంపతులు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి దంపతులు గణపురం సిఐ కరుణాకర్ దంపతులు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ , గణపురం రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య లుకోటగుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు, నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు మఠం గంగాధర్, శివశ్రీ మల్కమటం శివశ్రీ ప్రత్య గాత్మ, జూలపల్లి నాగరాజులు నిర్వహించగా కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లుపాల్గొన్నారు కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపురం సిఐ కరుణాకర్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాలు. కల్పించారు.

## మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలందరూ శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఘనంగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామెర మండల పరిధిలోని వివిధ శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దామెర మండల కేంద్రంలోని శివాలయం, ల్యాదల్ల గ్రామంలోని శివాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివునికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయాలు భక్తుల నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా రాత్రంతా జాగరణ కార్యక్రమాలు, భజనలు, ప్రత్యేక పూజలు కొనసాగాయి. మహాశివరాత్రి ఆధ్యాత్మికతను పెంపొందించే పర్వదినమని పలువురు భక్తులు పేర్కొన్నారు. పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని, ప్రజలు శాంతి, సుఖ సంతోషాలతో వేడుకలు జరుపుకున్నారు.

## ఎలిశెట్టిపెల్లి గ్రామస్తుల యాభై యేండ్ల కల నెరవేరనుంది.



(మొదటి పేజీ తరువాయి...)

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి వస్తుందని గ్రహించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు హైదరాబాద్ ఇంజనీరింగ్ శాఖ అధికారుల వారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని ఎలిశెట్టిపెల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు అంచనా వేసి,ప్రభుత్వం దృష్టి కి ప్రతిపాదనను పంపించారు.బ్రిడ్జి మంజూరు చేపట్టి అతి త్వరలో ప్రజల కష్టాలు తీరనున్నాయని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఎలిశెట్టిపెల్లి గ్రామస్తుల యాభై యేండ్ల కల నెరవేరనున్నది.ఎలిశెట్టిపెల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి ప్రపోసల్ చేసిన మంత్రి సీతక్క గారి కృషికి సలాం,గ్రామస్తుల ఆనందానికి హద్దులు లేవు.ఈ బ్రిడ్జి మంజూరు ప్రపోసల్ తో గ్రామం మోక్షం పొందింది, గ్రామస్తులు మంత్రి సీతక్క గారు చేస్తున్న అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ బ్రిడ్జి గ్రామాల అభివృద్ధికి మరో మైలు రాయి మారనుంది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు,, కాంగ్రెస్ నాయకులు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, సర్పంచులు పలక చిన్నన్న, అట్టం రాంబాబు, దేవులపల్లి విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, మాజీ సర్పంచ్ చింత సుమలత రమేష్,సోషల్ మీడియా సోదారి హరీష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కర్నే సత్యం, వాసం రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పడిదాల సారయ్య,చెన్నెం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం





(మొదటి పేజీ తరువాయి...)

దేవాలయం లో మహాశివరాత్రి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి శుబానంద దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణవేదికపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు, భక్తులు తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరియు శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు.జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆపదలో ఆదుకోవడమే కాక నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

**హసన్‌పర్తి,ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి బస్టాండ్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నూట ఎనిమిది సేవల సిబ్బంది తమ నిజాయితీతో అందరి ప్రశంసలు అందుకున్నారు. తెల్లవారుజామున ఒకటి గంటల సమయంలో ఎల్కతుర్తి వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం, హనుమకొండ వైపు నుంచి వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో వరంగల్ చింతల్ ప్రాంతానికి చెందిన సయ్యద్ యాకూబ్ మోహినుద్దీన్ తీవ్రంగా గాయపడ్డాడు. తలకు, చెవికి బలమైన గాయాలు కావడంతో అధిక రక్తస్రావం జరిగింది. ఎదురుగా వస్తున్న బ్యాటరీ వాహనానికి కూడా స్వల్ప నష్టం కలగగా, అది నడుపుతున్న వ్యక్తికి తేలికపాటి గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న 108 అంబులెన్సు సిబ్బంది పైలట్ నాగరాజు,మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారు. అపస్మారక స్థితిలో ఉన్న సయ్యద్ యాకూబ్ వద్ద ఉన్న ముప్పై ఏడు వేల రూపాయలను భద్రపరచి, పూర్తి వివరాలతో హసన్ పర్తి పోలీసు సిబ్బందికి అప్పగించారు. అనంతరం పోలీసుల సహకారంతో బాధితుడిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని యంజియం ఆసుపత్రికు తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.నిజాయితీతో పాటు మానవత్వాన్ని చాటుకున్న నూట ఎనిమిది సేవల సిబ్బందిని స్థానికులు, బాధితుడి కుటుంబీకులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో సేవలే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ సిబ్బంది సమాజానికి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు.






# వల్బాపూర్ పశుపతినాథ్ దేవస్థానములో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో పశుపతినాథ్ దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళ ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. శివనామస్మరణతో మారుమోగిన ఆలయ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలు ఉదయం అఖండ దీపారాధనతో ప్రారంభమయ్యాయి. అనంతరం గణపతి పూజా నిర్వహించి, మహాన్యాస పూర్వక సామూహిక పంచామృత సహిత రుద్రాభిషేకాలు భక్తుల సమక్షంలో ఘనంగా చేపట్టారు. పాలు, పెరుగు, తేనే, నెయ్యి, చక్కెరతో, స్వామివారికి అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని అనుగ్రహం పొందారు. అర్చన కార్యక్రమాలు, బిల్వార్చన శివ సహస్రనామ పఠనం వంటి విశేష పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, భక్తులు ఉపవాస దీక్షలు పటిస్తూ శివారాధన చేయడం ద్వారా ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి లభిస్తాయని తెలిపారు. రాత్రి జాగరణ భజనలు శివ పారాయణ కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ పరిసరాలను విద్యుత్తు దీపాలతో అలంకరించగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

- శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచి గుండాల క్రాంతి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో పూజా కార్యక్రమం నిర్వహించి శివలింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శివుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని గ్రామ అభివృద్ధి చెందాలని శివుని వేడుకున్నట్లు సర్పంచి గుండాల క్రాంతి తెలిపారు .దీనితోపాటు పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ఉదయం నుండి భక్తుల తాకిడి మొదలైంది మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆత్మకూర్, నీరుకుళ్ల, పెద్దాపూర్ పెంచికలపేట, నాగయ్యపల్లి గ్రామాల్లో శివనామస్మరణ మారుమోగుతున్నది. భక్తులు ఉదయం 7 గంటల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఓం నమ.శివాయ అంటూ దేవాలయాల్లో శివలింగాలకు అభిషేకం చేసి దర్శించుకున్నారు. మహిళలు ఎక్కువగా జాగారణ ఉపవాసలు ఉన్నామంటూ పెద్ద ఎత్తున పాల్గొని శివలింగానికి అభిషేకం చేసి తన కోరికలను తీర్చాలని శివుని కోరుకుంటున్నామని పలువురు భక్తులు తెలిపారు.

# కిలో వెండి నాగపడిగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్న కుటుంబ సభ్యులు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలోని శివరాత్రి పర్వదినాన శ్రీ రాజరాజేశ్వర ఆలయ శివలింగానికి మూడు లక్షల విలువ చేసే కిలో వెండితో నాగపడిగా చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. బరిదుల రవీందర్ రెడ్డి సునీత దంపతులు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, తాము శివ భక్తులు అని కోరిన కోరికలు తీరితే వెండి సమర్పిస్తామని మొక్కుకున్నట్లు తెలిపారు. సజీవ లింగానికి వెండితో నాగపడిగా చేయించి ఆలయ అర్చకులు శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. అనంతరం ఘనంగా శివపార్వతుల కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్మిడి లచ్చిరెడ్డి, చల్ల నరేందర్ రెడ్డి, మద్దె రాములు, కొమ్మిడి వెంకట్ రెడ్డి, చల్ల ప్రతాప్ రెడ్డి, భగవాన్ గౌడ్, కొప్పెర కుమారస్వామి, సురేందర్రావు, అల్లెపు రాజు, రావుల విజయ్, భేటీ కేశవులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి పండుగపై త్రైత సిద్ధాంత ప్రచారం

- ప్రబోధ సేవా సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు






**భీమదేవరపల్లి ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ (కొత్తపల్లి) గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంధాల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ శివరాత్రి విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, శివలింగంపై ఉండే మూడు విభూది రేఖలు జీవాత్మ, ఆత్మ, పరమాత్మలకు, చిహ్నాలని తెలిపారు. ఆత్మను ఆరాధించడం ద్వారానే జీవుడు మోక్షానికి పొందుతాడని దీనికి సంకేతంగానే మధ్యలో ఉండే విభూది రేఖ పై ఎర్రని బొట్టు పెడతారని ఆయన వివరించారు. మూడు ఆత్మల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్యమైన విషయం శివరాత్రి జాగరణ అంటే కేవలం నిద్ర మేలుకోవడం కాదని మాయపట్ల జాగృతి కలిగి భగవంతునిపై శ్రద్ధగా జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం తెలియజేయడం అని అర్థం. త్రిగుణములు లేని స్థితిని రాత్రి "అంటారు" శి "లి అనే బీజాక్షరం అగ్నికి గుర్తు అలాగే "వ అనే బీజాక్షరం నీరుకి గుర్తు అగ్ని ఏ విధంగా నీటిని దహించి ఆవిరి చేస్తుందో అలాగే జ్ఞానాగ్ని అనేది కర్మ ను కాల్చి వేస్తుంది తద్వారా జీవుడు జన్మలు నుండి బయటపడి మోక్షం పొందుతాడు. త్రిగుణములు లేని దైవమును చేరుతాడు. "అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి "అని అంటారు కావున అందరూ మోక్షం పొందాలని అనేది శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు జీవితంలో ఒక సంవత్సర కాలం గడిచిపోయినది అని గుర్తు చేయడానికి ఈ పండుగలు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి విలువైన సమయాన్ని ఆయుష్షును దైవ ధ్యాసలో ఉండాలి అనేదే ఈ పండగల అంతరార్థం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, గోపికృష్ణ, రామస్వామి, నరేష్, సంతోష్, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ఆశ్రిత, అద్వితీయ, ప్రచారంలో పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం





**నడికూడ, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి):** నడికూడ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం వద్ద ఆదివారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి–గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ త్రయోదశి, ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నంలో వేద పండితులు కడివెండి ప్రశాంతాచార్యులు, బండ్లోజు రమేశాచార్యులు వేద మంత్రోచ్చరణల మధ్య వివాహం జరిపించారు.ముందుగా ఎదర్కొల్లు, గణపతి పూజ, పుణ్యవచనం, అఖండ దీపారాధన, మహాసంకల్పం, మాంగల్యధారణ, అంకురారోపణం, అక్షతారోపణం, మహాశీర్వచనం నిర్వహించి తీర్థప్రసాదం పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి చేతుల మీదుగా స్వామివారికి, అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ చేసి కళ్యాణం నిర్వహించారు.అనంతరం స్వామివారిని రథంపై గ్రామ వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో మొక్కులు చెల్లించారు. మహాశివరాత్రి రోజునే బ్రహ్మంగారి కళ్యాణం జరగడంతో హరి–శివ నామస్మరణతో గ్రామం కళకళలాడింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు, మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి యుగంధర్ తదితరులు హాజరయ్యారు. సంఘం నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు.

# శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర



**హనుమకొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)**

చారిత్రాత్మక కట్టడంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం లో మహాశివరాత్రి పర్వదినం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించబడింది. తెల్లవారుజామున 3:30 గంటలకు సుప్రభాత సేవ, మంగళ వాయిద్యాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఉత్తిష్ఠ గణపతి ఆరాధన, రుద్రేశ్వరునికి పాశుపత రుద్రాభిషేకం నిర్వహించబడింది. ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సామూహిక రుద్రాభిషేకాలు నిరంతరంగా కొనసాగాయి.సాయంత్రం 5:30 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్ర సుముహూర్త సమయంలో రుద్రేశ్వరి-రుద్రేశ్వర స్వామివారి కల్యాణోత్సవం మహాగణపతి ఆరాధనతో ప్రారంభమైంది. స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య పూజ, పంచాన్నిక దీక్ష, అంకురారోపణ, నందీశ్వర-బృంగేశ్వర పూజల అనంతరం ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదికపై ప్రతిష్ఠించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు దంపతులు ముత్యాల తలంబ్రాలు సమర్పించి, పట్టు వస్త్రాలు అర్పించారు.యజ్ఞోపవీతధారణ, జిలకర్ర బెల్లం, పాదపూజ, మహాసంకల్ప మంత్రోచ్చారణల మధ్య మంగళగౌరీ పూజ, మాంగల్యధారణ, అక్షతారోహణ, పుష్పార్చన వంటి కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ఉభయదాతలుగా వద్దిరాజు వెంకటేశ్వర్లు దంపతులు, మాడిశెట్టి సాంబయ్య దంపతులు వ్యవహరించారు.అర్ధరాత్రి లింగోద్భవ సమయమున మహాన్యాసపూర్వకంగా 111 రుద్రములతో నమక-చమక పఠనం మధ్య 101 లీటర్ల ఆవుపాలు, 51 లీటర్ల పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, పండ్ల రసములతో 12 మంది వేద పండితుల ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు వైభవంగా కొనసాగింది.ఈ మహోత్సవంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, కడియం కావ్య, బసవరాజు సారయ్య, సిరికొండ మధుసూదనా చారి, కొండా సురేఖ బంధువులు, దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు, సన్ ప్రీత్ సింగ్, కాసర్ల శ్యామ్ తదితర ప్రముఖులు పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకాలు నిర్వహించారు.సుమారు 5000 మంది భక్తులు అభిషేకంలో పాల్గొనగా, లక్షలాదిమంది భక్తులు క్యూలైన్లలో శివనామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించగా, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.రుద్రేశ్వర సేవా సమితి సభ్యులు విశేష సేవలందించగా, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భక్తులకు మంచినీరు అందించారు. సుధీర్ రావు, తాడూరి రేణుక బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇవ్వగా, బోడిగ లక్ష్మీనారాయణ శివపార్వతుల కళ్యాణ హరికథా కాలక్షేపంతో భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తారు. మహాశివరాత్రి రాత్రి పర్వదినంగా శివైక్యాన్ని ప్రసాదించే ఆధ్యాత్మిక ప్రయాణంగాభావించబడుతుంది.భక్తి భావంతో సమర్పించిన పత్రం, పుష్పం, ఫలం, నీరు ఏదైనా పరమశివుడు ఆనందంతో స్వీకరిస్తాడనే శివతత్వ సందేశం ఈ వేడుకల ద్వారా ప్రతిధ్వనించింది. శివనామ స్మరణ, బిల్వదళార్చన, జాగరణతో భక్తులు పరమేశ్వరుని కృపను పొందారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**పరకాల ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భవాని సమేత కుంకుమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు హాజరై మాట్లాడారు.. పవిత్ర మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, గందె సీతారాములు, గందే వెంకటేశ్వర్లు, గంజి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున పోలీస్ బందోబస్తును మరింత పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.పుష్కర ఘాట్ మరియు తెప్పోత్సవం జరుగు ప్రాంతాన్ని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కట్టుదిట్టంగా అమలు చేయాలని, అనుమతి ఉన్న వాహనాలకు మాత్రమే ప్రవే శం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు స క్రమంగా నిర్వహించి, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలకు ప్రత్యేక సదుపాయా లు కల్పించాలని తెలిపారు. పార్కింగ్‌ను నిర్ణయించిన ప్రదేశాల్లోనే ఏర్పా టు చేయాలని, గుడి పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ని రంతర నిఘా కొనసాగించాలని సూచించారు. సీసీటీవీ పర్యవేక్షణతో పాటు డ్యూటీలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద పరిస్థితులు గ మనిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక



**ఖానాపురం /ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం కొడ్తి మాట్ తండా లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా నాయకుడు జాటోతు జేత్రం గోర్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు, జంతుబలులు, మద్యపానానికి వ్యతిరేకంగా సేవాలాల్ మహారాజ్ పెద్ద ఎత్తున ప్రచారం చేశారన్నారు. మద్యాన్ని తాకవద్దు, మాంసాన్ని ముట్టవద్దు అని బోధించి ప్రజలను సంస్కరించారని కొనియాడారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోర్ గవణ్య బోడ కిషన్ గోర్, గుగులోతు సుధాకర్ గోర్, లావుద్య ప్రవీణ్ గోర్ తదితరులున్నారు.

## శ్రీ భద్రేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం







**హనుమకొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ):** చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానం పరిసరాల్లో ఉన్న శ్రీ భద్రేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. పంచభూత లింగ శైవ క్షేత్రాలలో అగ్ని లింగంగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రానికి 15-02-2026 ఆదివారం తెల్లవారుజామున 5 గంటల నుంచే వేలాదిమంది భక్తులు తరలివచ్చి శ్రీ భద్రకాళి అమ్మవారిని, భద్రేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ముందుగా వాంఛితార్థ ప్రదాయకుడైన శ్రీ వల్లభ గణపతిని దర్శించి, అనంతరం భద్రేశ్వర స్వామివారికి పంచామృతాలు, ఫలరసాలు తదితర విశేష ద్రవ్యాలతో అభిషేకార్చనలు నిర్వహించగా, భద్రకాళి అమ్మవారికి భక్తులు కుంకుమార్చనలు చేశారు. గత ఐదు రోజులుగా కొనసాగిన మహారుద్రయాగం ఈరోజు ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు అంచనా వేశాయి.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు చల్లటి త్రాగునీరు, పండ్లు, శొండెలు (శనగలు), కందగడ్డలు పంపిణీ చేశారు. జాగరణ నిమిత్తం సాయంత్రం 5 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తారు.శ్రీ చక్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఉచిత ఆరోగ్య శిబిరం, అంబులెన్స్ సదుపాయం కల్పించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత ఆదేశాల మేరకు దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, మయూరి రామేశ్వరరావు, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, మూగ శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ సాంబశివనాయుడు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించి తేజోలింగమూర్తి భద్రేశ్వరునికి అభిషేకం చేశారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి దంపతులు కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.పూజానంతరం ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ప్రముఖులకు ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. వరంగల్ నగర ప్రముఖ వ్యాపారవేత్త వనమాల సుధాకర్ దంపతులు తమిళనాడు కుంభకోణంలో తయారుచేయించిన కాంస్య పాత్రలను ఆలయానికి సమర్పించడం విశేషంగా నిలిచింది.మొత్తంగా మహాశివరాత్రి సందర్భంగా అగ్నిలింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో భక్తి, శ్రద్ధ, సేవా కార్యక్రమాలు సమన్వయంతో ఆధ్యాత్మిక ఉత్సవ వాతావరణం నెలకొంది.

# జవహర్ నగర్ లో వాలీబాల్ క్రీడలు

- క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)**

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో జవహర్ నగర్ వాలీబాల్ ప్రీమియర్ లిగ్ సీజన్ -1 క్రీడలను ఆదివారం నిర్వహించారు. ఈ క్రీడలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన కాసేపుక్రీడకారులతో వాలీబాల్ ఆట ఆడారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రవీణ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందు కుసాగాలని సూచించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఆయన నిర్వాహకులను కొనియాడారు క్రీడలలో గెలుపోటములు సహజమని,క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని కోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్వాహకులు బాదం ప్రవీణ్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడల చీఫ్ ఆర్గనైజర్ కిరణ్, హతీష్, మనోజ్, భాస్కర్, రవికుమార్, కార్తీక్ యూత్ నాయకులుపాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేతావత్ శిభారాణి

- రాజేందర్ కాంగ్రెస్‌లో చేరిక



**వర్ధన్నపేట ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన నేతావత్ శిభారాణి–రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నేతావత్ శిభారాణి,రాజేందర్ మాట్లాడుతూ, 5వ వార్డు ప్రజల మద్దతుతో స్వతంత్రంగా విజయం సాధించిన తాను, వార్డు అభివృద్ధి వేగవంతం చేయాలనే లక్ష్యంతో తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లో తిరిగి చేరినట్లు తెలిపారు. తండాల అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని, అందరి సహకారం కోరారు. ఎమ్మె ల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీలో చేరిన శిభారాణి, రాజేందర్‌కు స్వాగతం పలికారు. 5వ వార్డు సమగ్ర అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, బండి చైతన్య రెడ్డి, 5వ వార్డు కాంగ్రెస్ నాయకులు రాందాన్ నాయక్, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బైక్ ర్యాలీ

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** బంజారాల ఆర్యాధ్య దైవంగా కొలిచే సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని సేవాలాల్ గోర్మిటి మలాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రంగశాయిపేట నాయుడు పెట్రోల్ పంపు వద్ద గల సేవాలాల్ మందిరంలో సేవాలాల్ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి బంజారాల సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు, హోమం మరియు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజార నాయకులు మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ సహకారంతో సేవాలాల్ మందిరాన్ని పూర్తి స్థాయిలో నిర్మిస్తామని అన్నారు. బంజారాల వేశదారణలతో చిన్నారులు, మహిళలు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకు ముందు నాయుడు పెట్రోల్ పంపు నుండి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, ప్రధాన కార్యదర్శి తారాచంద్ నాయక్, కోశాధికారి మహేశ్వర్ నాయక్, రాము నాయక్, మల్సూర్ నాయక్, సీతారాం నాయక్, బాదావత్ బాలాజీ నాయక్, హరిలాల్ నాయక్, వీరన్న నాయక్, బద్రు నాయక్, ప్రసాద్ నాయక్, హుస్సేన్ నాయక్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్, 43వ డివిజన్ అధ్యక్షుడు చింతా ప్రకాష్, మాడుగుల రాజ్ కుమార్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## అప్పం కిషన్ కు చైర్మన్ పదవి ఇవ్వాలి

- 9వ వార్డు ప్రజల ఏకగ్రీవ డిమాండ్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 15:** భూపాలపల్లి మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అప్పం కిషన్ యాదవ్ 9వ వార్డు నుండి భారీ మెజార్టీతో విజయం సాధించారు. గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులు మరియు పార్టీ అధిష్టానం మద్దతుతో పోటీ చేసిన ఆయనను మున్సిపాలిటీ చైర్మన్‌గా నియమించాలని 9వ వార్డు ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం జరగనున్న నేపథ్యంలో భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని పుల్లూరి, రామయ్యపల్లి, మహబూబ్‌పల్లి, బీసీ కాలనీ ప్రాంతాలకు చెందిన ప్రజలు అప్పం కిషన్ యాదవ్‌కు చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. ఆదివారం మహబూబ్‌పల్లి గ్రామంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు.గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలపై అవగాహనతో, నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తున్న నాయకుడు అప్పం కిషన్ యాదవ్ అని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు అతీతంగా విశేష ఆదరణ పొందిన ఆయనను 9వ వార్డు ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించుకున్నారని తెలిపారు.సౌమ్యుడు, ప్రజల మనిషి, ఎమ్మెల్యే విధేయుడిగా ఎల్లప్పుడూ పార్టీ ఆదేశాలు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న యువ నాయకుడైన అప్పం కిషన్ యాదవ్‌కు చైర్మన్ పదవి కేటాయిస్తే మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కలుగుతుందని ప్రజలు,అభిప్రాయపడ్డారు.అందువల్ల స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి ఆలోచించి బీసీ బిడ్డ అయిన అప్పం కిషన్ యాదవ్‌కు మున్సిపాలిటీ చైర్మన్ పదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, 9.వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాలు మహా రాజ్ 287 వ జయంతి వేడుకలు





**రాయపర్తి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:** బంజారా & సేవాలాల్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బాలు నాయక్ తండా గ్రామ సర్పంచ్ భూక్యా సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలోగిరిజనుల ఆరాధ్య దైవం బంజారాల ఆత్మీయ గురువు దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త బంజారా సంస్కృతి పరిరక్షణకు పాటుపడిన సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగాసంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలనూ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగాసేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గిరిజన సర్పంచులు నివాళులర్పించారు.బంజారా ప్రజల సంక్షేమం కోసం తన జీవిత అంకితం చేసిన మహోన్నతుడు సేవలాల్ అని,ఆ మహానుడి ఆశయాలు నేటి తరానికిస్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. బాలు నాయక్ తండ గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి సమ్మయ్య నాయక్ సూర్య తండా సర్పంచ్ బన్షా నాయక్, పన్యా నాయక్ తండ సర్పంచ్ మునావత్ కిషన్ నాయక్, దుబ్బ తండా సర్పంచ్ గోపాల్ నాయక్, వాంకుడోత్ తండా సర్పంచ్ దేవేందర్ నాయక్, జింకురాం తండా సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్ నాయక్, బాలాజీ తండా సర్పంచ్ మోహన్ లాల్,ఉకల్ సర్పంచ్ లాలమ్మ హరి సింగ్,జేతురం తండా సర్పంచ్ గుగులోతు స్వప్న విజయ్ నాయక్, మండల బంజర నాయకులు పరమేష్,గుగులోత్ యాకుబ్, చెక్రు నాయక్ మరియు గిరిజన సోదరులు పాల్గొన్నారు.

## కొత్త కొమురవెల్లి దేవాలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన కొడకండ్ల శ్రీకాంత్(అయ్యగారు)

**సంగెం,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆశాలపల్లి గ్రామంలోని కొత్త కొమురవెల్లి దేవాలయంలో ఆదివారం ప్రజలు భక్తులు మహాశివరాత్రి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.వందలాదిమంది భక్తులు తరలివచ్చి శివరాత్రి వేడుకల్లో పాల్గొని శివునికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శివాలయం ముందు శివుని ఆశీస్సులు కోసం పెద్ద సంఖ్యలో వరసలో నిలబడి శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి శివుని ఆశీస్సులు పొందారు.అనంతరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొడకొండ్ల శ్రీకాంత్ అయ్య గారి చేతుల మీదగా అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగాయి.భక్తులు కూడ పెద్ద సంఖ్యలో పాల్గొని,పెద్దపట్నాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు





## పర్వతాల శివాలయానికి గంట వితరణ

- సిఆర్పిఎఫ్ జవాన్ గూగులోతు మురళి నాయక్



**పర్వతగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండలం దేవిలాల్ తండాకు చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ గూగులోతు మురళి నాయక్ మహాశివరాత్రి సందర్భంగా పర్వతాల శివాలయానికి 6 కిలోల గంటను కుటుంబ సభ్యులతో కలిసి వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదుగుల రాజు, బండి సంతోష్, వేణుగోపాల్, చింతల శ్రీనివాస్, గుడి పూజారి హర్షవర్ధన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి పలువురికి గాయాలు..!



**పర్వతగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**ద్విచక్ర వాహనం అదుపు తప్పి పలువురికి గాయాలైన సంఘటన పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం ఘాట్ రోడ్లో జరిగింది. స్థానికుల వివరాలు ఇలా పర్వతాల శివాలయానికి దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో మండల కేంద్రానికి చెందిన చెనమాల వంశీ, వేణుకు గాయాలు అయ్యాయి. వారితో పాటు నడిచి వెళ్తున్న చిలుకమ్మకు కాలు విరగగా, కస్తూరి అనే అమ్మాయి గాయపడింది. వారిని మెరుగైన వైద్యం అందించడానికి 108లో వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఘనంగా రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

- అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం
- వేలాదిగా తరలివచ్చిన శివ భక్తులు

**రాయపర్తి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అతి పురాతనమైన రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజాము నుండి రాత్రి 12 గంటల లింగోద్భవ కాలం వరకు భక్తులు త0డోపతండాలుగా విచ్చేసి రుద్ర కోటేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు, షేకాలు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ వెలుగులతో రంగురంగుల దీపాలతో కనుల విందుగా మారింది.బిల్వపత్రాలను లింగంపై పెట్టి మొక్కులు సమర్పించుకున్నారు.అనంతరం భక్తులకు ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి ప్రసాదాలను అందించారు. సందర్భంగా వారు దీవిస్తూ మండల కేంద్రంలోని ప్రజలు సకల కుటుంబాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి బేతా మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కళ్యాణాన్ని రాయపర్తి మండలం కేంద్రంలోని రామాలయం పూజారులు అరుట్ల రంగాచార్యులు రామకృష్ణమాచార్యులు రమణాచార్యులు శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ ప్రజల శాఖ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేళాదిగా చేసి స్వామివారిని దర్శించుకున్నారు.



# షాపెల్లిలో పురాతన రాజన్న గుట్ట శివాలయం

- కాకతీయుల వైభవానికి సాక్ష్యం!

**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15**

ఏటూరునాగారం మండలం పరిధిలోని షాపెల్లి గ్రామానికి సమీపంలోని రాజన్న గుట్ట కీకారణ్యంలో వెలసిన పురాతన శివాలయం, కాకతీయుల సామ్రాజ్యం కాలం నాటి అద్భుత చారిత్రక వారసత్వంగా నిలిచింది. శతాబ్దాల చరిత్రను మోస్తున్న ఈ ఆలయం, నాటి కాకతీయుల ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా మారింది.







**గుప్తనిధుల కోసం తవ్వకాలు గ్రామస్తుల ఆందోళన**

ఇటీవలి కాలంలో గుర్తు తెలియని దుండగులు గుప్తనిధుల కోసం గుట్టపై తవ్వకాలు చేపట్టిన ఘటనలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. పురాతన ఆలయ సంపదకు ముప్పు వాటిల్లుతుండటంతో షాపెల్లి గ్రామ పూర్వీకులు, పెద్దలు అప్రమత్తమై ఆలయ పరిరక్షణకు ముందుకొచ్చారు. కాకతీయుల కాలం నాటి ఈ శివాలయాన్ని గుర్తించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ దైవ మహిమను చాటుతున్నారు.

**మహాశివరాత్రి వేడుకలు ఘనంగా**

మహాశివరాత్రి సందర్భంగా పగలు–రాత్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జాగరణలు నిర్వహిస్తూ భక్తులు రాజన్న గుట్టకు తరలివస్తున్నారు. మొక్కులు చెల్లిస్తూ కోరికలు నెరవేరాయని విశ్వాసంతో పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతున్నారు. గ్రామస్తులు ఆలయ కమిటీని ఏర్పాటు చేసి, తమ సొంత ఖర్చులతో త్రాగునీరు, విద్యుత్, తాత్కాలిక రహదారి సౌకర్యాలు కల్పిస్తున్నారు. భక్తులకు పులిహోర, లడ్డూ ప్రసాదాలు అందజేస్తూ రాజన్న గుట్ట ప్రత్యేకతను చాటుతున్నారు.

**ప్రభుత్వాల నిర్లక్ష్యం అభివృద్ధి ఎక్కడ?**

శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం విచారకరం అని గ్రామస్తులు వాపోతున్నారు. పురాతన కాకతీయుల శిల్ప సంపదకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న ఈ ఆలయానికి శాశ్వత రహదారి, శుద్ధి చేసిన త్రాగునీటి సదుపాయం, స్థిర విద్యుత్, రక్షణ గోడ, భద్రతా చర్యలు అత్యవసరమని కోరుతున్నారు.వెంటనే చర్యలు తీసుకోవాలిరాజన్న గుట్ట పురాతన శివాలయాన్ని పర్యాటక–ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ప్రత్యేక నిధులు కేటాయించి శాశ్వత పూజా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాకతీయుల చరిత్రకు ప్రతీకగా నిలిచిన ఈ ఆలయానికి సరైన గుర్తింపు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

**శతాబ్దాల చరిత్రను కాపాడుకుందాం రాజన్న గుట్టను రాష్ట్ర పటంలో నిలబెట్టుకుందాం!**

గ్రామస్తులు కోరుతున్నారు. ఆదివారం ఉదయం నుండి రాత్రి గంటల వరకు9.30వరకు ప్రత్యేక అభిషేకాలు స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపెల్లి రాజన్న గుట్ట ఆలయ కమిటీ మదరీ రాజు. ఉపాధ్యక్షులు కోరగట్ల లక్ష్మణరావు. ప్రధాన కార్యదర్శి మాదరి రమేష్. కార్యదర్శి కుక్కల జనార్ధన్. కోశాధికారి మాదరీ. రాంబాబు. కొమిరె రమేష్. గ్రామ సర్పంచి రాందేని నరసింహమూర్తి రాజు. ఉపసర్పంచ్ వావిలాల నర్సింగరావు. పిఎసిఎస్ డైరెక్టర్ మాదరీ రామయ్య. హుండాయ్ మాజీ సర్పంచ్ కాక వెంకన్న. పూజారులు కొమురె రాములు. గొంది గౌరమ్మ. కుక్కల శంకర్. చిక్క వెంకన్న. చిక్క ఎల్లమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో వరిగడ్డి కట్టలు



**టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:**మండలం లోని రాఘవరెడ్డిపేట గ్రామం లో మారం కిరణ్ కు చెందిన గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు అగ్నికి అహుతయ్యాయి. స్థానికులు నీళ్లు పోసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీ వారు సంఘటన స్థలానికి చేరుకునే లోపు గడ్డి కట్టలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ ఎస్ నాయకులు



**చెన్నారావుపేట ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):**చేన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో లింగాల పూలమ్మ ఉదయం హార్ట్ స్ట్రోక్ తో మరణించిన విషయాన్ని తెలుసుకునీ మృతదేహానీకి, నివాళులు అర్పించిన అమీనాబాద్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు

## గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు అభినందనీయం

- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ





**వెంక టాపూర్/ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ( ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లో ఉన్న రామప్ప దేవాలయంలో మహాశివ రాత్రిని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ దాతగా ఉచిత శుద్ధి చేయబడిన త్రాగునీటి కేంద్రాన్ని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేందర్ జీ మాట్లాడుతూ..గత 15ఏళ్ళుగా రామప్పలో ఉచిత త్రాగునీరు అందించడం గొప్ప విషయమని అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు,రామప్ప ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ మిల్కూరి ఐలయ్య,ఈఓ శ్రీనివాస్,రామప్ప ఆలయ కమిటీ సభ్యులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,పిట్టల మధు, కోటి,ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు డి.బలరాం రెడ్డి, ఎస్.రవీందర్ రెడ్డి,పి.నాగ రాజు,సిహెచ్. రమేష్,ఏ. రాజు,ఎం రమేష్,ఎస్. రవీందర్,సోమ నర్సయ్య,ఎన్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హరోం హర..శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు..!

- -హాజరై మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే రేవూరి కూడా చైర్మన్ ఇనగాల బీజేపీ నాయకులు కాళిప్రసాద రావు విజయచందర్ రెడ్డి





**సంగెం,పిబ్రవరి15(ప్రజాజ్యోతి ):** మండలంలోని కుంటపల్లి సంగెం ఆశాలపల్లి ఎల్గూర్ రంగంపేట గొల్లపల్లి గ్రామాలలో శివ శివ శంకరా..భక్తవ శంకరా..బ్రహ్మమురారీ సురార్చిత లింగం..హరహర మహాదేవ..శంభోశంకర..'అంటూ సాగిన శివ నామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి.మండల వ్యాప్తంగా ఆదివారం రోజున మహాశివరాత్రి వేడుకలు కనుల పండువగా సాగాయి.వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శైవక్షేత్రాలు కిక్కిరిశాయి.వేకువ జామునుంచే పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు.రుద్రాభిషేకాలు, శివపార్వతుల కల్యాణం,లింగోద్భవ పూజలు నిర్వహించారు.అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి,బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు,డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీ వారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం వారికి దేవాలయాల చైర్మన్లు తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పేర్ల లలిత రమేష్ యాదవ్,పెంతల సువర్ణ,కుంటపల్లి దేవాలయ చైర్మన్ ఇందూరి శివారెడ్డి,ప్రధాన కార్యదర్శి జున్న దేవేందర్ యాదవ్,సంగమేశ్వర స్వామీ చైర్మన్ మునుకుంట్ల కోటి,ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల మనోహర్,నాయకులు కందగట్ల నరహరి,మెట్టుపల్లి రమేష్, దామెరుప్పుల చంద్రమౌళి, చేరాలు, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

- ♦ సామూహిక మహాన్యాస రుద్రాభిషేకం, శివకళ్యాణం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 100 మంది పుణ్య దంపతుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులచే సామూహిక మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు అయ్యవారి నేతృత్వంలో కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఉదయం గ్రామంలోని పురవీధులలో శివయాత్రను ఘనంగా నిర్వహించగా, సన్నాయి మేళాలు, కోలాటాలతో గ్రామం శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం శివకళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివకళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ ప్రముఖులు, భక్త భజన మండలి సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండ్లపహాడ్ రాజరాజేశ్వరుడిని దర్శించుకున్న మాజీ ఎంపీ సీతారామ్ నాయక్



**నల్లబెల్లి, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** కాకతీయ రాజుల కాలం నాటి చారిత్రక ప్రాశస్త్యం కలిగిన నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో కొలువైన శ్రీ రాజ రాజేశ్వరా స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారామ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.మాజీ ఎంపీ సీతారామ్ నాయక్‌తో పాటు డాక్టర్ ఉదయ్ సింగ్, అంగోతు భద్రయ్య, కంబంపాటి ప్రతాప్ తదితరులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజా కోటయ్య వీరికి వేద మంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనం అందించారు. ఆలయానికి విచ్చేసిన మాజీ ఎంపీని, ఇతర నాయకులను గ్రామ సర్పంచ్‌లు కద్దురి శ్రీనివాస్, జాటోత్ రవి చిన్న, ఆలయ పూజారి రాజా కోటయ్యలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అజ్మీరా లక్ష్మి సామ్య, జరుపుల సోమ్లా, నాయకులు తేజవత్ భద్రు, లావద్య రాంసింగ్, జాటోత్ దాధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వ దినం సందర్భంగా శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు





**గణపురం, ఫిబ్రవరి15, ప్రజాజ్యోతి:** ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలోనీ శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దంపతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలసుఖశాంతులు,నియోజకవర్గ అభివృద్ధి సర్వాంగ సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలుగా నిలిచి సమాజంలో సత్సంస్కారాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి లో వైభవంగా మహాశివరాత్రి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో నర్సంపేట నియోజకవర్గం మార్మోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామ శివాలయంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆలయానికి విచ్చేయగానే అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివలింగానికి జలాభిషేకం, రుద్రాభిషేకం చేసిన ఆయన, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ.మహాశివరాత్రి ఆధ్యాత్మికతకు ప్రతీక. శివుని అనుగ్రహంతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, శాంతి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. బోలా శంకరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయలో విద్యుత్ సిబ్బంది నిరంతర సేవలు






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం సేవలు అందించడం జరుగుతుందని ఎన్పీడిసిఎల్ ములుగు ఎస్ఈ ఎ.ఆనందం తెలిపారు.ఆదివారం వారు రామప్పలో నిరంతరవిద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రామప్పలో మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎలక్ట్రికల్ సేఫ్టీ స్టిక్కర్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు విద్యుత్ తీగలను తాకడం కానీ,తీగలపై బట్టలు ఆరవేయడం కానీ, ట్రాన్స్ఫార్మర్ ఫెన్సింగ్ తీగలను ముట్టుకోవడం గానీ చేయరాదని సూచించారు. విద్యుత్ పరికరాల వద్ద ఏర్పాటు చేసిన సేఫ్టీ స్టిక్కర్ల సూచనలను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ఈ ఆనందంతోపాటు ములుగు డిఈ రాజు, ములుగు ఏడిఈ వేణు గోపాల్,వెంకటాపూర్ ఏఈ రమేశ్,ఎస్ఎల్ఐ జి. ఉదయ భాస్కర్,సబ్ ఇంజనీర్లు సాంబరాజు, విష్ణువర్ధన్ ,లైన్ ఇనస్పెక్టర్, లైన్ మెన్లు, ఏఎల్ ఎంలు, అన్ మ్యాన్డ్ కార్మికులుబ్రేక్ డౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెనాలిలో పడి 52 గొర్రెలు మృతి



**టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్లమండలంలోని ఆరెపల్లి గ్రామ సమీపంలో ని కెనాల్ ను దాటుతున్న క్రమంలో ఒక్కసారిగా కెనాల్ వాటర్ రావడంతోప్రమాదవశాత్తు 52గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి వాటిలో కుర్రె వీరయ్య కు చెందిన 26 గొర్రెలు ఉన్నాయి.విషయం తెలుసుకున్న ఎస్ఐ సుధాకర్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

## 287వ సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ సమాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**చెన్నారావుపేట ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి )** మండలం లో సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సేవాలాల్ సమాజ్ అధ్యక్షులు భూక్య బిచ్చా నాయక్ అధ్యక్షత వహించడం జరిగింది. బంజారా ఆరాధ్య దైవమైన సేవాలాల్ బంజారా జాతి కృషి కొరకు ఎంతో కృషి చేశారని అదే విధంగా ఈ సమాజంలో బంజారా ప్రజలు ఐక్యంగా ఉండాలని అతను ప్రజలను ప్రబోధించడం జరిగింది. సేవాలాల్ 1739 సంవత్సరంలో ఫిబ్రవరి 15 అనంతపురం జిల్లాలోని రాంజీ నాయక్ తండాలో జన్మించడం జరిగింది. పశువుల కాపరిగా ఉండి బంకమట్టితో రొట్టెలను చేసి తినేవారు తాను తెచ్చుకున్న చద్ది వేరే వారి ఆకలి తీర్చడానికి సేవాలాల్ సేవా భావంతో ప్రజలలో మెలిగి భగవంతునిగా ఆరాధ్య దైవంగా ఆదర్శవంతంగా నిలబడడం జరిగింది. కావున సేవాలాల్ జయంతి ఉత్సవాలను బంజారా ప్రజలు అతి ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుగులోతుమోహన్ , మాలోతుసూర్య ప్రకాష్ , అంగోతుస్వామి భూక్య రవికుమార్, లకావత్ సంతోష్ ,మాలోత్ సక్రు ,గుగులోతు భోచేయనాయక్ వాంకుడుతుశంకర్ , మాలోత్ దేవేందర్ భానోత్ బాలాజీ భాస్కర్, శ్రీను సురేష్ బోడ నరసింహ జాటోత్ అనిల్, నరేష్ మరియు కమిటీ సభ్యులు వివిధ తండాల నుండి వచ్చిన సర్పంచులు గ్రామ పెద్దలు మరియు బంజారా జాతి ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





**వర్ధన్నపేట ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి :** బంజారా సమాజ చరిత్రలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరు అక్షరాలా ఆరాధ్యంగా నిలిచింది. ఆధ్యాత్మిక మార్గదర్శిగా, ధర్మబోధకుడిగా, సమాజ సంస్కర్తగా ఆయన చూపిన దారి నేటికీ బంజారా సమాజానికి దిక్సూచి. సేవ, సత్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు వర్ధన్నపేట మండలం, చంద్రు తండా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. చంద్రుతండా గ్రామ సర్పంచ్ భూక్య నీలా రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోరు సిక్వాడి వచ్చారి దళ్ రాష్ట్ర ప్రముఖ్ కేపీ నాయక్ హాజరయ్యారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం చంద్రు తండ గ్రామపంచాయతీ ప్రాంగణం వద్ద మహా భోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించి, సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేపీ నాయక్ మాట్లాడుతూ బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ జీవితం ఒక ఆధ్యాత్మిక ప్రయాణం మాత్రమే కాదు, ఒక సామాజిక ఉద్యమం కూడా. బంజారా సమాజంలో వ్యాప్తి చెందిన అజ్ఞానం, మూఢనమ్మకాలు, విభేదాలను తొలగించి సమగ్రతను నెలకొల్పేందుకు ఆయన కృషి చేశారని అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి సమానమని, కుల, వర్గ భేదాలు లేకుండా అందరూ ఐక్యంగా జీవించాలనే సందేశాన్ని ఇచ్చారన్నారు. ఆయన బోధనలు సత్యం, ధర్మం, సేవ భావాలపై నిలిచాయి. సేవ చేయడం ద్వారానే జీవితం సార్థకం అవుతుందని ఆయన చెప్పేవారు. సమాజానికి మేలు చేసే పనులే నిజమైన ఆరాధన అని ఉపదేశించారు. బంజారా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఐక్యతతో ముందుకు సాగాలని ప్రేరేపించారు. ఆయన చూపిన మార్గం సమాజానికి నైతిక బలం ఇచ్చింది. సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక నాయకుడే కాదు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న సంస్కర్త. మహిళలకు గౌరవం, సమాజంలో పరస్పర సహకారం, ధర్మబద్ధమైన జీవనం వంటి అంశాలను ప్రోత్సహించారు. సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడంలో ఆయన ఆలోచనలు కీలక పాత్ర పోషించాయి.సేవాలాల్ మహారాజ్ జీవితం నేటి తరాలకు ఒక స్ఫూర్తి. విభేదాల కంటే ఐక్యత గొప్పదని, అహంకారం కంటే వినయం మేలని, స్వార్థం కంటే సేవ శ్రేష్ఠమని ఆయన చూపించారు. సమాజం బలపడాలంటే పరస్పర గౌరవం అవసరమని ఆయన బోధించారు. మొత్తంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి కేవలం ఒక ఆచరణాత్మక వేడుక కాదు. అది విలువలను గుర్తు చేసే రోజు. సేవ, సత్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలను ఆచరణలో పెట్టే సంకల్ప దినం. బంజారా సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడిగా సేవాలాల్ మహారాజ్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. దేశంలో ఉన్న కోట్లాది మంది గిరిజనులకు సేవాలాల్ మార్గదర్శి, ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన బాటలో అందరూ నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రు తండా గ్రామ సర్పంచ్ భూక్యా నీలా – రవినాయక్, ఉపసర్పంచ్ భూక్యా బుజ్జి – భద్రునాయక్, వార్డుమెంబర్లు, దేశ్య , వెంకన్న,వెంకటేష్, రాజు, నెహ్రూ, స్వామి, రాజేందర్ రాథోడ్, తండా నాయకులు,రామచంద్రు, వెంకన్న, శ్రీరాములు,రవి, రాజు, బోజ్యా, గోర్సేన నాయకులు, చిట్టిబాబు, కృష్ణ, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు





**టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి న్యూస్:** లయకారకుడు సృష్టికి మూలం ఆ బోలా శంకరుడు హిందువులు జరుపుకునేపవిత్రమైన పండుగలలో మహాశివరాత్రికి విశిష్టత ఉంది మాఘ బహుళ చతుర్దశి తిథి నాడు మహాశివరాత్రి పర్వదినాన్నిజరుపుకుంటారు.మహాశివరాత్రి రోజున ఉపవాసం జాగరణ లకు విశేష ప్రాధాన్యత ఉంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలలో ఆదివారం తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు శివునికి పాలు, పూలు, పండ్లు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహిస్తూ భక్తి పరవంశంలో మునిగిపోయారు. టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట శివాలయంలో, వెలిశాల శ్రీ శివ కేశవ స్వామి ఆలయంలో శివపార్వతుల పల్లకి సేవ ఊరేగింపు ఎదురుకోలు సేవ నిర్వహించి వేద పండితుల మధ్య మంత్రోత్చానాలతో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అలాగే బోర్నపల్లిలో గట్టు మల్లన్న జాతరలో శివసత్తులు బోనాలతో ఒగ్గు కళాకారులతో స్వామివారికి పట్నాలు చెల్లించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అలాగే ఎమ్మెల్సీ మధుసూదనాచారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచరణాలతో వారిని ఆశీర్వదించారు.వారు మాట్లాడుతూ దెవాది దేవుడైన శివుడిని అభిషేకించి అర్చించి పూజించడం పట్లప్రజల్లోసుఖ స ంతోషాలువెలుగొందుతాయ ని అభిషేక ప్రియుడైన శివున్ని ఆరాధించడం వలన అపమృత్యు దోషాలుతొలుగుతాయని ఆ శివయ్య కరుణ కటాక్షాలతోప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకరఅంటుఆలయాలు మారుమోగినాయి. భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలు భాగంలో వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.భక్తులకు ఏటువంటి అసౌకర్యంకలగకుండా త్రాగునీరు,ప్రాథమిక ఆరోగ్య వైద్య బృందంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచులుతెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,సీనియర్ నాయకులు కత్తి సంపత్,సర్పంచ్ లు నేరెళ్ల రామకృష్ణ,వంగ మమత శ్రీధర్,బొడ్డు తిరుపతి,నాంపెల్లి వీరేశం,సదానందం, శ్రీనివాస్,ప్రభాకర్, నరేష్, సాంబయ్య, పాలుగోన్నారు.